RNI No: APTEL /25/A2860

# సీమ వార్త సాయంకాలం

అనంతపురం | సంపుటి : 1 | సంచిక : 28 | పేజీలు : 4 | శనివారం 1 ఆగస్టు 2026 | ఎడిటర్ : బీరే ఈశ్వరయ్య | వెల : 2/-



## తిరుమలలో ఓ మోస్తరు రద్దీ

- శ్రీవారి దర్శనానికి 15 గంటల సమయం
- 31 కంపార్ట్‌మెంట్లలో స్వామివారి దర్శనం కోసం వేచి ఉన్న భక్తులు
- శుక్రవారం రూ. 4.46 కోట్లుగా నమోదైన శ్రీవారి హుండీ ఆదాయం
- నిన్న స్వామి వారిని దర్శించుకున్న 71,393 మంది భక్తులు



# స్వర్ణాంధ్ర విజన్‌కు ఇదొక శుభదినం

రూ.18వేల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శ్రీకారం..


ఈ ప్రాజెక్టులు ఏపీని శరవేగంగా, అభివృద్ధి దిశగా తీసుకెళ్తాయి

గిరిజన సంప్రదాయ నృత్యం థింసాను చూసి మధురానుభూతికి లోనయ్యా

## ఉత్తరాంధ్ర కొత్త చరిత్రకు నాంది పలికింది

- "ఉత్తరాంధ్ర శక్తికి నిదర్శనం ఈ ఎయిర్‌పోర్టు
- భూములిచ్చిన రైతులకు పాదాభివందనం చేస్తున్నా
- ఉత్తరాంధ్ర వాసి జీఎమ్మారే ఈ ఎయిర్‌పోర్టు నిర్మించారు
- తొలి అడుగు వేసిన అశోక్‌గజపతిరాజు, నిర్మాణం పూర్తిచేసే బాధ్యత తీసుకున్న రామ్మోహన్ ఇక్కడి వారే





**భోగాపురం**

ఏపీ అభివృద్ధిలో ఇవాళ కీలకమైన రోజు.. స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్‌కు ఇదొక శుభ దినం అని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. భోగాపురంలో నూతనంగా నిర్మించిన అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రధాని జాతికి అంకితం చేశారు. రూ.18వేల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ప్రధాని మాట్లాడారు. అందరికీ నమస్కారం అంటూ తెలుగులో ప్రసంగం ప్రారంభించిన మోదీ.. సింహాచలం అప్పన్న, పైడితల్లి అమ్మవారికి ప్రణామాలు తెలిపారు. పవిత్రమైన ఉత్తరాంధ్రకు వచ్చే అదృష్టం దక్కిందని మోదీ అన్నారు. "రూ.18వేల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టాం. ఈ ప్రాజెక్టులు ఏపీని శరవేగంగా, అభివృద్ధి దిశగా తీసుకెళ్తాయి. గిరిజన సంప్రదాయ నృత్యం థింసాను చూసి మధురానుభూతికి లోనయ్యా. అభివృద్ధిలో రికార్డులతో పాటు థింసా నృత్యం కూడా రికార్డు సృష్టించింది. ఒకేసారి 13వేల మంది గిరిజన మహిళల నృత్యం నిజంగా అద్భుతం. చంద్రబాబు విజన్‌కు హృదయపూర్వక అభినందనలు.

# అసెంబ్లీలో విద్వేష ప్రసంగాలకు చెక్

- తెలంగాణ స్పీకర్ ఛాంబర్‌లో కమిటీ కీలక భేటీ
- అసెంబ్లీలో వ్యక్తిగత దూషణలకు చెక్ పెట్టడమే ప్రభుత్వ లక్ష్యమన్న పొన్నం ప్రభాకర్
- వారం రోజుల్లో మరోసారి భేటీ కానున్న కమిటీ



అసెంబ్లీలో విద్వేషపూరిత, రెచ్చగొట్టే వ్యాఖ్యలను నిరోధించేందుకు తెలంగాణ ప్రభుత్వం సన్నాహకాలు ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ ఛాంబర్‌లో సెలెక్ట్ కమిటీ చైర్మన్, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన ఈరోజు కీలక సమావేశం జరిగింది. ఈ భేటీకి అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌తో పాటు కమిటీ సభ్యులు దానం నాగేందర్, మధుసూదన్ రెడ్డి, యశస్విని రెడ్డి, కవ్వంపల్లి సత్యనారాయణ, కోవ లక్ష్మి, కూనంనేని సాంబశివరావు, మాణిక్ రావు హాజరయ్యారు. సమావేశంలో విద్వేష ప్రసంగాలు, క్రైమ్ బిల్లు ప్రతిపాదనలపై సమగ్రంగా చర్చించారు. సమావేశం అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడుతూ... అసెంబ్లీ పరిధిలో సభ్యులు భావప్రకటనా స్వేచ్ఛను వినియోగించుకుంటూనే, ఇతరులను వ్యక్తిగతంగా దూషించడం లేదా విద్వేషపూరిత ప్రసంగాలు చేయకుండా ఉండేలా బలమైన చట్టం తీసుకురావడమే తమ కమిటీ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. శాసనసభ వర్షాకాల సమావేశాలు ముగిసేలోపు ఈ క్రైమ్ అండ్ హేట్ స్పీచ్ బిల్లుపై పూర్తి నివేదికను అసెంబ్లీకి సమర్పించే దిశగా కార్యాచరణ రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. వారం రోజుల్లో కమిటీ మరోసారి సమావేశం కానుంది. వివిధ రాజకీయ పార్టీలతో పాటు సమాజంలోని ప్రముఖులు, నిపుణుల సలహాలను పరిగణనలోకి తీసుకుని నివేదికను తుదిరూపు ఇస్తామన్నారు. ఈ చట్టం ఎవరి హక్కులనూ కాలరాయదని, కేవలం సభ గౌరవాన్ని, వ్యక్తుల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకేనని భరోసా ఇచ్చారు.



## స్పెయిన్‌లోకి 60,000 మంది వలసదారుల వెల్లువ

- గంటల్లోనే వెనుదిరిగిన వైనం
- స్పెయిన్‌లోని సెయూటాకు పోటెత్తిన వేలాది మొరాకో వలసదారులు
- భద్రతా బలగాల చర్యలతో వెనుదిరిగిన 45,000 మంది
- తొక్కిసలాట, నీట మునిగి 67 మంది వలసదారులు మృతి
- మొరాకో రాజు క్షమాభిక్షతో విడుదలైన ఖైదీలే కారణమనే ఆరోపణలు
- పరిస్థితి భయానకమంటూ స్పందించిన డొనాల్డ్ ట్రంప్

# గ్రీన్‌ఫీల్డ్ హైవే షురూ!

- హైదరాబాద్ నుంచి విశాఖకు తగ్గనున్న 56 కిలోమీటర్ల దూరం
- త్వరలో ప్రారంభం కానున్న ఖమ్మం-దేవరపల్లి గ్రీన్‌ఫీల్డ్ హైవే
- పూర్తయిన ఆర్వోబీల నిర్మాణం
- ప్రస్తుతం లోడ్ టెస్టింగ్ చేస్తున్న అధికారులు
- ఇక హైదరాబాద్ నుంచి విశాఖపట్నానికి 56 కిలోమీటర్లు తగ్గనున్న దూరం



రెండు తెలుగు రాష్ట్రాలను అనుసంధానిస్తూ ఖమ్మం నుంచి దేవరపల్లి మధ్య నిర్మించిన తొలి యాక్సెస్ కంట్రోల్ గ్రీన్‌ఫీల్డ్ హైవే (ఎన్‌హెచ్-365 బీజీ) మరో వారం రోజుల్లోనే పూర్తి స్థాయిగా అందుబాటులోకి రానుంది. దీనికి సంబంధించి ఇది వరకే రోడ్లు, వంతెనల నిర్మాణం పూర్తయినప్పటికీ, ధ్వంసలాపురం సమీపంలోని రైల్వే ట్రాక్‌పై రోడ్ ఓవర్ బ్రిడ్జి (ఆర్వోబీ)ల పనులు నెమ్మదించాయి. దీంతో కొంతకాలంగా వైరా నుంచి దేవరపల్లి వరకు టోల్‌ప్లాజాలను తెరచి రవాణాకు అనుమతించారు.

# నాపై కోపంతోనే సొరంగం ఆపారు

- కేసీఆర్‌పై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఫైర్
- తనపై కోపంతోనే కేసీఆర్ ఎస్ఎల్‌బీసీ సొరంగాన్ని ఆపారని మంత్రి ఆరోపణ
- సొరంగం పూర్తయితే 4 లక్షల ఎకరాలకు నీరందేదని వ్యాఖ్య
- రూ.300 కోట్లతో పనులు మళ్లీ ప్రారంభించామని వెల్లడి
- 2028 జూలై నాటికి సొరంగం పూర్తి చేసి నీళ్లిస్తామని హామీ



మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తనపై ఉన్న రాజకీయ కక్షతోనే శ్రీశైలం ఎడమ గట్టు కాలువ (ఎస్ఎల్‌బీసీ) సొరంగం పనులను గతంలో కేసీఆర్ ఉద్దేశపూర్వకంగా విస్మరించారని ఆయన ఆరోపించారు. శనివారం నల్గొండ జిల్లాలోని పలు మండలాల్లో పర్యటించిన మంత్రి, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి మాట్లాడుతూ, "2007లోనే అమెరికా నుంచి యంత్రాలు తెప్పించి సొరంగం పనులు ప్రారంభిస్తే, కేవలం నాకు పేరు వస్తుందనే దురుద్దేశంతో కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక వాటిని నిలిపివేశారు. అప్పట్లో ఆ పనులను కొనసాగించి ఉంటే రూ.1,000 కోట్లతో రెండేళ్లలోనే పూర్తయ్యేవి.



## భోగాపురం ఎయిర్ పోర్టు క్రెడిట్ వార్

- ప్రాజెక్టుకు పునాది వేసింది జగనే అన్న వైసీపీ
- అన్ని అనుమతులు జగన్ హయాంలోనే సాధించామని వెల్లడి
- ప్రాజెక్టు విజయంలో చంద్రబాబు పాత్ర లేదన్న వైసీపీ

## హైడ్రా పనులతో మారిన రూపు..

- నిండుకుండలా ఉప్పల్ నల్లచెరువు
- భారీ వర్షాలతో పూర్తిగా నిండిపోయిన చెరువు
- రూ. 20 కోట్లతో హైడ్రా చేపట్టిన అభివృద్ధి పనుల సత్ఫలితం
- మురుగునీరు కలవకుండా ప్రత్యేక కాలువ నిర్మాణం
- పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అధికారుల ప్రణాళిక



శనివారం 1 ఆగస్టు 2026

సీమ వార్త సాయంకాలం

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

# అవ్వ తాతలపై... ఆప్యాయత చూపిన కలెక్టర్

పారదర్శకంగా పెన్షన్ల పంపిణీ జరగాలి...!!

జానకంపల్లిలో లబ్ధిదారులకు పింఛన్లు అందజేసిన... కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్





బుక్కపట్నం,ఆగస్టు,1:సీమ వార్త సాయంత్రం.

బుక్కపట్నం మండలం, జానకంపల్లి గ్రామంలో శనివారం నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్ పాల్గొని లబ్ధిదారులకు నేరుగా పింఛను నగదును అందజేశారు. ఈ పర్యటనలో భాగంగా కలెక్టర్ స్వయంగా లబ్ధిదారుల గృహాలకు వెళ్ళి పింఛను సొమ్మును పంపిణీ చేశారు. జనకంపల్లి గ్రామానికి చెందిన పలువురు లబ్ధిదారులకు కలెక్టర్ చేతుల మీదుగా పింఛన్లు అందాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో, పారదర్శకంగా ఇంటి వద్దకే పింఛను సొమ్మును అందించడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. పింఛన్ల పంపిణీ ప్రక్రియలో ఎలాంటి లోపాలు లేకుండా, సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. లబ్ధిదారులతో కలెక్టర్ మాట్లాడి, వారి యోగక్షేమాలను మరియు స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఎ పిడి నరసయ్య,స్థానిక మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



# ప్రజారోగ్యంపై నిర్లక్ష్యం తగదు.... 48 గంటల్లో క్లీన్ చేయకపోతే వేటు తప్పదు

....కర్నాటక నాగేపల్లిలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ.

.....చెత్త, మురుగునీటి నిల్వలపై తీవ్ర ఆగ్రహం -- అధికారులకు 48 గంటల గడువు.

.....డెంగ్యూ రహిత పుట్టపర్తియే మన లక్ష్యం- ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి... ....జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్.

పుట్టపర్తి,ఆగస్టు,1:సీమ వార్త సాయంత్రం.





డెంగ్యూ వంటి సీజనల్ వ్యాధులు వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు తక్షణ చర్యలు తీసుకోవడం అత్యంత ఆవశ్యకమని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్రీ ఎ. శ్యామ్ప్రసాద్ స్పష్టం చేశారు.పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని కర్నాటకనాగేపల్లి ప్రాంతంలో జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా రోడ్ల పక్కన పేరుకుపోయిన చెత్తను, వీధుల్లో నిలిచివున్న మురుగునీటిని పరిశీలించిన ఆయన తీవ్ర అసంతృప్తిని, ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.ప్రజారోగ్య ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని 48 గంటల వ్యవధిలో పేరుకుపోయిన చెత్తను పూర్తిగా తొలగించాలని, నిలిచివున్న మురుగునీటిని ఖాళీ చేయాలని అధికారులను ఆదేశించారు.పారిశుధ్య నిర్వహణ పట్ల అధికారుల నిర్లక్ష్యాన్ని ఏమాత్రం సహించేది లేదని, విధుల నిర్వహణలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. శానిటేషన్ పనులను క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని పుట్టపర్తి ఆర్డీఓ,స్పెషల్ ఆఫీసర్ పి. సువర్ణను ఆదేశించారు.పరిసర ప్రాంతాల్లో దోమల నివారణకు అదనపు సిబ్బందిని, యంత్రాలను వెంటనే రంగంలోకి దించి ఫాగింగ్ మరియు పిచికారీ పనులు పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులును స్పష్టంగా ఆదేశించారు.

**ప్రజలకు కలెక్టర్ విజ్ఞప్తి...**

"డెంగ్యూ రహిత పుట్టపర్తిని సాధించడమే మన అందరి ప్రాథమిక లక్ష్యం. నివాసాల ప్రాంగణాల్లో మరియు పరిసరాల్లో ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా ప్రతి ఒక్కరూ శ్రమదానం చేయాలి. పరిసరాల పరిశుభ్రతలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమైనది.



# అలిమినేని చొరవతో.... చదువు కై"సైకిల్" ఎక్కిన స్టూడెంట్స్!!

....విద్యార్థుల భవిష్యత్తు కోసమే కూటమి ప్రభుత్వం కృషి:

--ఐదో రోజు గ్రామీణ విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ.

గాయపడిన టీడీపీ కార్యకర్తకు రూ.25 వేల ఆర్థిక సాయం





కళ్యాణదుర్గం, ఆగస్టు 1 సీమవార్త సాయంకాలం:




గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించి వారి విద్యాభ్యాసాన్ని ప్రోత్సహించడమే లక్ష్యంగా ఎస్సార్సీ సంస్థ సహకారంతో సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు తెలిపారు. కంబదూరు మండలం ములకనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన ఐదో రోజు సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని విద్యార్థులకు వారి తల్లిదండ్రుల సమక్షంలో సైకిళ్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు కోసం కూటమి ప్రభుత్వం విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి మౌలిక వసతులు కల్పించడంతో పాటు యూనిఫాంలు, షూస్, బెల్ట్, బ్యాగులు, పుస్తకాలు, నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందిస్తూ ప్రభుత్వ విద్యను బలోపేతం చేస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యసించి తమ పాఠశాలలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఎస్సార్సీ సంస్థ ఆధ్వర్యంలో సుమారు రూ.5 కోట్ల వ్యయంతో నియోజకవర్గ వ్యాప్తంగా 7,300 మంది 9, 10 తరగతులు, ఇంటర్మీడియట్ చదువుతున్న గ్రామీణ విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సంస్థలోని వేలాది మంది సిబ్బంది శ్రమిస్తున్నారని పేర్కొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'తల్లికి వందనం' పథకం ద్వారా ప్రతి ఇంట్లో చదువుతున్న అర్హులైన విద్యార్థులందరికీ ప్రయోజనం కల్పించామని ఎమ్మెల్యే తెలిపారు. అంగన్‌వాడీ టీచర్లకు కూడా ఈ పథకం వర్తింపజేసినట్లు చెప్పారు. రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా భోగాపురం విమానాశ్రయాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించడం గర్వకారణమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ కృషితో రాష్ట్రానికి భారీ పెట్టుబడులు వస్తున్నాయని, తిమ్మసముద్రం ప్రాంతంలో పారిశ్రామిక కారిడార్ ఏర్పాటుతో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అన్నారు. అనంతరం గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు దండా ఎగదాలి గోవిందప్ప ఇటీవల ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద చికిత్స పొందుతుండగా ఆయనను పరామర్శించి రూ.25 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల, స్థానిక నాయకులు, విద్యాశాఖ అధికారులు, ఎంఈఓలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అవ్వ తాతల కోసం 10 వేల కోట్లు ఖర్చు..!!

....ప్రతి నెల 1 న పెన్షన్ల పండుగతో ప్రతి అవ్వా,తాత మొహాల్లో ఆనందం చూస్తున్నాం.

.....సీఎం చంద్రబాబు నేతృత్వంలో ఏపీలో సంక్షేమం ,అభివృద్ధి అమలు

....5వ తరం ఫైటర్ జెట్ యూనిట్ పరిశ్రమ ఏర్పాటుతో పుట్టపర్తి నియోజకవర్గ రూపురేఖలు మారడంలి ఖాయం

.....త్వరలో ఆమడగూరు ప్రాంతంలో అతి పెద్ద రిలయన్స్ సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు

....నియోజవర్గానికి లక్షల పెట్టుబడులు, వేలాది ఉద్యోగాలు రానున్నాయి

....ఇంటింటికి తెలుగుదేశం ప్రచార కార్యక్రమం లో ప్రజల నుంచి అనూహ్య స్పందనలి వస్తోంది.

.. జనం మధ్య జనం జేజేలతో.... ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి బర్త్ డే వేడుకలు.

.....కప్పలబండ లో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్న టీడీపీ కుటుంబ సభ్యులు





పుట్టపర్తి ఆగస్టు 01 సీమ వార్త సాయంత్రం.

ప్రతి నెల ఒకటో తేదీన ఎన్టీఆర్ భరోసా సామా జిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణంలో జరుగుతుండగా, ప్రతి అవ్వా--తాత ముఖంలో ఆనందాన్ని చూడటం ఎంతో సంతోషంగా ఉందని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అన్నారు. శనివారం పుట్టపర్తి మండలం కప్పలబండ గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలసి లబ్ధిదారులకు ఎంఎల్ఏ పల్లె సింధూర రెడ్డి స్వయంగా పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, రాష్ట్ర బడ్జెట్‌లో రూ.10 వేల కోట్లకు పైగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కోసమే కేటాయించడం ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి జన్మదినం సందర్భంగా కప్పలబండ గ్రామంలో అడుగడుగునా టీడీపీ కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కేక్ ను కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకి గ్రామస్తులు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజాసేవలో ఎమ్మెల్యే గా మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి ప్రజా ప్రతినిధులు రాష్ట్ర డైరెక్టర్లు వలిపి శ్రీనివాసులు,యశోద రాయుడు ,సహకార సొసైటీ అధ్యక్షులు విజయ కుమార్ ,రాష్ట్ర టీడీపీ కార్యనిర్వహక కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, టీడీపీ నాయకులు మాజీ సర్పంచ్ పెద్దన్న ,చంద్రశేఖర్ ,శ్రీనివాసులు ,గోపాల్ ,నారాయణ స్వామి, నాగరాజు , మాధవి,రాధా, భాగ్య లావణ్య, మణి మాల,జ్యోతి, శ్యామల ఇతర మహిళా కార్యకర్తలు,టీడీపీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



సీమ వార్త సాయంకాలం
శనివారం
1 ఆగస్టు 2026

# గుడిపల్లి, తుంగోడులో అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాలు

**సోమందేపల్లి ఆగష్టు 1 సీమ వార్త సాయంకాలం** మండల కేంద్రంలోని గుడిపల్లి, తుంగోడు అంగన్వాడి కేంద్రంలో సిడిపిఓ డాక్టర్ శాంతలక్ష్మి ఆధ్వర్యంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ తల్లి పాలు ప్రకృతి ప్రసాదించిన అమూల్యమైన వరమని నవజాత శిశువుకు తల్లిపాలు అత్యుత్తమమైన సంపూర్ణమైన ఆహారమన్నారు. పుట్టిన వెంటనే వచ్చే పసుపు రంగు పాలను కొలస్ట్రం అంటారని దీనిని "మొదటి టీకా" అని కూడా పిలుస్తారని ఇందులో వ్యాధులను ఎదుర్కొనే రోగనిరోధక శక్తి అధికంగా ఉంటుందన్నారు.ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచనల ప్రకారం శిశువు పుట్టిన మొదటి గంటలోనే తల్లి పాలు పట్టించాలని మొదటి ఆరు నెలల వరకు తల్లి పాలు మాత్రమే ఇవ్వాలన్నారు. ఈ కాలంలో నీరు, తేనె, గ్లూకోజ్ లేదా ఇతర ఆహార పదార్థాలు ఇవ్వకూడదని ఆరు నెలల తర్వాత పౌష్టికాహారంతో పాటు రెండేళ్లు లేదా అంతకంటే ఎక్కువ కాలం తల్లి పాలను కొనసాగించడం మంచిదన్నారు.తల్లి పాలు శిశువు శారీరక, మానసిక ఎదుగుదలకు ఎంతో అవసరమని ఇవి సులభంగా జీర్ణమవుతాయని విరేచనాలు న్యుమోనియా వంటి వ్యాధుల నుండి రక్షణ కల్పిస్తాయని శిశువు ఎదుగుదలకు కావలసిన అన్ని పోషకాలు సరైన మోతాదులో తల్లి పాలలో లభిస్తాయన్నారు.తల్లి పాలివ్వడం వల్ల తల్లికి కూడా అనేక ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. ప్రసవం తర్వాత గర్భాశయం త్వరగా సాధారణ స్థితికి




చేరుతుందని రక్తస్రావం తగ్గుతుందని అలాగే రొమ్ము క్యాన్సర్, అండాశయ క్యాన్సర్ వచ్చే ప్రమాదం తగ్గుతుందని పేర్కొన్నారు. తల్లి – శిశువు మధ్య ప్రేమ, అనుబంధం మరింత బలపడుతుందని అందువల్ల ప్రతి తల్లి తన బిడ్డకు తప్పనిసరిగా తల్లి పాలను అందించాలన్నారు. కుటుంబ సభ్యులు కూడా తల్లికి అవసరమైన విశ్రాంతి, పౌష్టికాహారం అందించి ఆమెను ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ మంజుల, అంగన్వాడి కార్యకర్తలు నాగరత్న, రాధిక గర్భవతులు,బాలింతలు ,తల్లులు పాల్గొన్నారు.

## పురం లో....గణేష్ ఉత్సవ సమితి నూతన కమిటీ ఎన్నిక

అధ్యక్షులు వైటి శ్రీనివాసులు, కోశాధికారిగా జర్నలిస్ట్ ప్రదీప్ ఎన్నిక.



**హిందూపురం ఆగస్టు ఒకటి సీమ వార్త సాయంత్రం.** మన రాష్ట్రంలో అత్యంత వైభవంగా శోభాయమానంగా నిర్వహించే గణేష్ ఉత్సవాలు హిందూపురం ప్రథమ స్థానంలో నిలుస్తుంది. గత దశాబ్దాల కాలంగా హిందూపురంలో దాదాపు 300 గణేష్ మంటపాలా నిర్వాహకులను కలుపుకుని అందరి ఆమోదయోగ్యంతో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వహిస్తున్నాము. ఈరోజు స్థానిక సురప కట్టకింద వెలసి ఉన్న వారెమ్మ దేవాలయంలో అన్ని మంటప నిర్వాహకులు కలుసుకొని నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. నూతన కమిటీకి అధ్యక్షులుగా వైటి శ్రీనివాసులు , ఉపాధ్యక్షులుగా నల్లపేట ఆదర్శ్ కుమార్, ఎన్ ఆర్ రాఘవేంద్ర, ప్రధాన కార్యదర్శిగా టి కే బాబు , కోశాధికారిగా యన్ .ప్రదీప్ ( విలేఖరి) , గౌరవ సలహాదారులుగా పెద్దలు శ్రీ బిఎస్ విద్యాసాగర్, జె పి కే రాము, చారు కీర్తి , రమేష్ రెడ్డి, పాండు స్వామి, వెంకటేష్ గురుస్వామి, రాయల్ గోపాల్ , రామ్మూర్తి ను ఎన్నుకోవడం జరిగింది అలాగే ఈసీ మెంబర్లుగా 19 మందిని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో పెద్దకోట్ల విఆర్ఓ కుళ్లాయప్ప మృతి,

**కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆర్డిఓ రాంభూపాల్ రెడ్డి,**



**తాడిమర్రి ఆగస్టు 1(సీమ వార్త) సాయంత్రం.** పెద్ద కోట్ల గ్రామరెవెన్యూ అధికారి (వీఆర్వో) కుల్లాయప్ప శనివారం అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న ధర్మవరం రెవెన్యూ డివిజనల్ అధికారి రామ భూపాల్ రెడ్డి, తాసిల్దార్ రెడ్డిలక్ష్మి, డిప్యూటీ తాసిల్దార్ భాస్కర్ రెడ్డి తో పాటు రెవెన్యూ సిబ్బంది మృతుని స్వగ్రామమైన మర్రిమేకలపల్లి గ్రామానికి వెళ్లి మృతి చెందిన కుల్లాయప్ప భౌతిక దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢసానుభూతి వ్యక్తం చేశారు.కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ అంత్యక్రియల ఖర్చులకోసం ప్రభుత్వం తరఫున 25 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ వీఆర్వో కుల్లాయప్ప మృతి రెవెన్యూ వ్యవస్థకు తీరనిలోటని ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో వారి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

# పాలసముద్రం లో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు

.....హాజరైన సిడిపిఓ డాక్టర్ శాంతలక్ష్మి .

... సూపర్వైజర్ నాగరాణి ఆధ్వర్యంలో కార్యక్రమాలు.


**గోరంట్ల ఆగస్టు 01 సీమ వార్త సాయంత్రం.** గోరంట్ల మండలం లోని పాలసముద్రం అంగన్వాడి కేంద్రం లో ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగరాణి ఆధ్వర్యంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సిడిపిఓ డాక్టర్ శాంతలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరు అయినారు.ఈ కార్యక్రమంలో సిడిపివో డాక్టర్ శాంతలక్ష్మి మాట్లాడుతూ తల్లి పాలు ప్రకృతి ప్రసాదించిన అమూల్యమైన వరం. నవజాత శిశువుకు తల్లి పాలు అత్యుత్తమమైన, సంపూర్ణమైన ఆహారం. పుట్టిన వెంటనే వచ్చే పసుపు రంగు పాలను కొలస్ట్రం అంటారు. దీనిని "మొదటి టీకా" అని కూడా పిలుస్తారు. ఇందులో వ్యాధులను ఎదుర్కొనే రోగనిరోధక శక్తి అధికంగా ఉంటుంది.ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచనల ప్రకారం, శిశువు పుట్టిన మొదటి గంటలోనే తల్లి పాలు పట్టించాలి. మొదటి ఆరు నెలల వరకు తల్లి పాలు మాత్రమే ఇవ్వాలి. ఈ కాలంలో నీరు, తేనె, గ్లూకోజ్ లేదా ఇతర ఆహార పదార్థాలు ఇవ్వకూడదు. ఆరు నెలల తర్వాత పౌష్టికాహారంతో పాటు రెండేళ్లు లేదా అంతకంటే ఎక్కువ కాలం తల్లి పాలను కొనసాగించడం మంచిది.తల్లి పాలు శిశువు శారీరక, మానసిక ఎదుగుదలకు ఎంతో అవసరం. ఇవి సులభంగా జీర్ణమవుతాయి, విరేచనాలు, న్యుమోనియా వంటి వ్యాధుల నుండి రక్షణ కల్పిస్తాయి. శిశువు ఎదుగుదలకు కావలసిన అన్ని పోషకాలు సరైన మోతాదులో



తల్లి పాలలో లభిస్తాయి. తల్లి పాలివ్వడం వల్ల తల్లికి కూడా అనేక ప్రయోజనాలు ఉన్నాయి. ప్రసవం తర్వాత గర్భాశయం త్వరగా సాధారణ స్థితికి చేరుతుంది, రక్తస్రావం తగ్గుతుంది. అలాగే రొమ్ము క్యాన్సర్, అండాశయ క్యాన్సర్ వచ్చే ప్రమాదం తగ్గుతుంది. తల్లి–శిశువు మధ్య ప్రేమ, అనుబంధం మరింత బలపడుతుంది. అందువల్ల ప్రతి తల్లి తన బిడ్డకు తప్పనిసరిగా తల్లి పాలను అందించాలి. కుటుంబ సభ్యులు కూడా తల్లికి అవసరమైన విశ్రాంతి, పౌష్టికాహారం అందించి ఆమెను ప్రోత్సహించాలి.ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు సుభద్ర, సుశీల లక్ష్మీనరసమ్మ గర్భవతులు, బాలింతలు ,తల్లులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర కొత్త చరిత్రకు నాంది పలికింది

**భోగాపురం:** అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటుతో ఉత్తరాంధ్ర కొత్త చరిత్రకు నాంది పలికిందని ముఖ్యమంత్రి చంద్రబాబు (జష్టుుఅంతీుఝెఎబ) అన్నారు. భోగాపురం ఎయిర్ పోర్టును ప్రధాని మోదీ జాతికి అంకితం చేసిన అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం మాట్లాడారు. "ఉత్తరాంధ్ర శక్తికి నిదర్శనం ఈ ఎయిర్‌పోర్టు. భూములిచ్చిన రైతులకు పాదాభివందనం చేస్తున్నా. ఉత్తరాంధ్ర వాసి జీఎమ్మార్‌ే ఈ ఎయిర్‌పోర్టు నిర్మించారు. తొలి అడుగు వేసిన అశోక్‌గజపతిరాజు, నిర్మాణం పూర్తిచేసే బాధ్యత తీసుకున్న రామ్మోహన్ ఇక్కడి వారే. భోగాపురం ఎయిర్‌పోర్టుకు నాడు కొబ్బరికాయ కొట్టింది మనమే.. నేడు గుమ్మడికాయ కొట్టింది మనమే. ఈ విమానాశ్రయంతో ఈ ప్రాంతం దశ, దిశ మారతాయి. ఉత్తరాంధ్రకు గూగుల్, స్టీల్ కంపెనీతో పాటు చాలా సంస్థలు వచ్చాయి. రెండేళ్ల క్రితం విధ్వంసమైన రాష్ట్రాన్ని చూశాం. కష్టాల్లో ఉన్న రాష్ట్రానికి ఆక్సిజన్ ఇచ్చిన వ్యక్తి మోదీ. పోలవరం, రైల్వే జోన్, విశాఖ ఉక్కును కాపాడిన వ్యక్తి మోదీ. ప్రధాని సహకారంతో ఉత్తరాంధ్రలో 189 ప్రాజెక్టులకు పెట్టుబడులు రాబోతున్నాయి. రూ.2,784 కోట్లతో 8 ప్రధాన సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తాం. రాజధాని అమరావతికి నిధులు ఇచ్చి అండగా నిలబడ్డారు. 2028 నాటికి అమరావతి మొదటి దశ పనులన్నీ పూర్తి చేసి ప్రధాని చేతుల మీదుగా ప్రారంభిస్తాం. ప్రధాని మోదీ .. 12 ఏళ్లుగా దేశాన్ని సమర్థంగా నడిపిస్తున్నారు. ఈ దేశాన్ని డిజిటల్ ఇండియాగా మార్చిన ఘనత ఆయనకే దక్కుతుంది. పరిపాలనలో అవినీతి ఆరోపణలు లేకుండా ముందుకెళ్తున్నారు. రోడ్లు, రైల్వేలు, విమానాశ్రయాలు నిర్మిస్తున్నారు. సౌరశక్తి, గ్రీన్ హైడ్రోజన్ ద్వారా కాలుష్యం తగ్గిస్తున్నారు. దేశంలో తీవ్రవాదం, నక్సలిజం లేకుండా అరికట్టారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం సుభిక్షంగా ఉంటోంది. ఇలాంటి నేతలను నా రాజకీయ జీవితంలో చూడలేదు. ప్రతి విషయంలో నేషన్ ఫస్ట్ .. అనే ప్రధానిని తొలిసారి చూస్తున్నా. భారత్.. 2047లోగా ప్రపంచంలోనే నంబర్ వన్‌గా మారుతుంది" అని సీఎం అన్నారు.



## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కార్యక్రమంలో ఎంపిడిఓ






**సోమందేపల్లి ఆగస్టు 1 సీమ వార్త సాయంకాలం** మండల కేంద్రంలోని సాయినగర్,జేజేఆర్ నగర్ లో శనివారం సామాజిక పెన్షన్లను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఎంపీడీఓ వెంకటలక్ష్మి, తెదేపా పట్టణ అధ్యక్షుడు వడ్డే సూరి, మాజీ ఎంపీటీసీ క్రిష్టప్ప,సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. మండల కన్వీనర్ నడింపల్లి వెంకటేష్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కూటమి ప్రభుత్వం ప్రజలందరూ సంతోషంగా ఉండటం కోసమే పనిచేస్తుందని తెలిపారు. ఏ సమస్య వచ్చినా తమ దృష్టికి తీసుకు రావాలని కోరారు. మండల కేంద్రంలోని నాగి నాయని చెరువు గ్రామంలో రాష్ట్ర బోయ వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ డివి ఆంజనేయులు స్థానిక అధికారులతో కలిసి లబ్దిదారులకు పెంచెన్లు పంపిణీ చేశారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈదుల బళాపురం గ్రామానికి చెందిన సిద్దమ్మ కు భర్త కురుబ ఆంజనేయులు క్యాన్సర్ తో మృతి చెందిన మరుసటి నెల నుంచే తంతు పెన్షన్ మంజూరైంది. దీంతో ఆమె ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు మరియు బీసీ సంక్షేమ చేనేత జోలి శాఖ మంత్రి సవితమ్మకు కృతజ్ఞతలు తెలిపారు. తమ కుటుంబానికి అండగా నిలిచిన ప్రభుత్వానికి రుణపడి ఉంటానని పేర్కొన్నారు. మండల కేంద్రంలోని గాంధీనగర్ బూత్ నంబర్ 127 లో పెనుకొండ నియోజకవర్గ కార్యదర్శి శివశంకర్ యాదవ్ బూత్ కన్వీనర్ గంగాధర్ సచివాలయ వెల్ఫేర్ నజీమా టిడిపి నాయకులు పలువురి లబ్ధిదారులకు పెన్షన్లను పంపిణీ చేశారు.

## అంతర్జాతీయ చెస్ లో మెరిసిన జీవన్ సాయి



**సోముందేపల్లి ఆగష్టు 1 సీమ వార్త సాయంకాలం** సోమందేపల్లి పోలీస్ స్టేషన్‌లో మహిళా కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీమతి రూప సోమందేపల్లికి చెందిన మాజీ సైనికుడి రాజకుమార్ యొక్క కుమారుడు జీవన్ సాయి 11/7/26 వ తేదీన బెంగళూరు లో జరిగిన అంతర్జాతీయ చెస్ టోర్నమెంట్‌లో ప్రతిభ కనబరిచి ఫైడ్ రాపిడ్ రేటింగ్ లో 1404 ను సొంతం చేసుకున్నాడు.ఈ అద్భుత విజయాన్ని సాధించిన జీవన్ సాయికి పలువురు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయి విజయాలు సాధించి, కుటుంబానికి, గురువులకు, రాష్ట్రానికి, దేశానికి మరింత కీర్తి తీసుకురావాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నారు.

## ఈనెల 12వ తేదీన అమ్మవారి బోనాల మహోత్సవం




**సోమందేపల్లి ఆగష్టు 1 సీమ వార్త సాయంకాలం** మండల కేంద్రంలో వెలిసిన తొగట వీర క్షత్రియ ఆరాధ్య దైవమైన శ్రీ చౌడేశ్వరి అమ్మవారి జయంతి (12 వ తేదీ) రోజున బోనాల మహోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఉదయం 9 గంటలకు ఎన్టీఆర్ సర్కిల్ నుండి డబ్బు వాయిద్యాల మేళ తాళాల నడుమ మహిళల బోనాల ఊరేగింపుతో అమ్మవారికి ప్రత్యేక శోభాయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు జిల్లా నలుమూలల నుండి ఈ శోభాయాత్రలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు కోరారు.

## ఉత్తమ పంచాయతీ అభివృద్ధి అధికారి పరమేశ్వరకుగణసన్మానం,



**తాడిమర్రి ఆగస్టు1 (సీమ వార్త) సాయంత్రం.** పిన్నదరి గ్రామపంచాయతీని అభివృద్ధి పథంలో నిలిపి పంచాయతీరాజ్ శాఖ అడిషనల్ కమిషనర్ సుధాకర్ రావు చేతుల మీదుగా ఉత్తమ పంచాయతీ అభివృద్ధి అధికారిగా అవార్డు పొందిన పరమేశ్వరకు స్థానిక టిడిపి నాయకులు ఘనంగా సన్మానం చేశారు. మాజీ ఎంపీటీసీ అశ్వర్థ నారాయణ,గుజ్జల శ్రీనివాసులు, ఆర్వేటి మురళి, రవి,గాలిపల్లి శ్రీనివాసులు తదితరులు శనివారం గ్రామ సచివాలయంలో పూలమాలలు వేసి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉత్తమ పంచాయతీ అభివృద్ధి అధికారిగా అవార్డు అందుకున్న పరమేశ్వర ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించి మరెన్నో గొప్ప అవార్డులు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

సీమ వార్త సాయంకాలం
శనివారం
1 ఆగస్టు 2026

# నిత్యం ప్రజా సేవలో... నిత్య అవసరాల పంపిణీ





బొబ్బిలి రాము పర్యవేక్షణలో...చౌడేశ్వరి కాలనీలో చౌక ధాన్యపు డిపో 1 ప్రారంభం.

మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి చేతుల మీదుగా షాపు ప్రారంభం.

హాజరైన...హస్తకళల స్టేట్ డైరెక్టర్ సోమశేఖర్, జిల్లా కార్యదర్శి నరేష్.

**గోరంట్ల ఆగస్టు 01 సీమ వార్త సాయంత్రం.** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం నిత్యం ప్రజా సేవలో నిత్యవసరాల సరుకులు పంపిణీ కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి పేర్కొన్నారు.గోరంట్ల పట్టణంలోని చౌడేశ్వరి కాలనీ ఒకటో వార్డు పరిధిలోని చౌక ధాన్యపు డిపో ఒకటి ని శనివారం కూటమి నాయకుల ఆధ్వర్యంలో బాలకృష్ణ చౌదరి రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి తో పాటు హస్తకళలా స్టేట్ డైరెక్టర్ సోమశేఖర్, పార్టీ జిల్లా కార్యదర్శి నరేష్, మాజీ ఎంపీపీ నిమ్మల విద్యాధరణి, నిమ్మల శ్రీధర్, నాగే నాయక్, గిరిధర్ గౌడ్, అజంతుల్ల జయరాం, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ జిల్లా మెంబర్ దేవరకొండ ఉమాశంకర్, బిజెపి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ బొట్టు శ్రీనివాసులు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ దేవాంగం శ్రీనివాసులు స్థానిక పార్టీ నాయకులు డీలర్ రమేష్,మల్లేష్, వాటర్ ప్లాంట్ కలీం లు హాజరై నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. ఈ నిబంధనలో బాలకృష్ణ చౌదరి కత్తిరించిన అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి లబ్ధిదారులకు సరుకులు అందజేశారు...సింగిల్ విండో డైరెక్టర్ నబి రసూల్, డీలర్ ఎస్వి నారాయణ, కురుబ మల్లికార్జున, గుంటి పల్లి చంద్ర, భరత్, నాగమణి,ఈశ్వర, కసిరెడ్డిపల్లి శంకర, బూత్ కన్వీనర్ కురుమల నరేష్, కురుమల నరేంద్ర, డీలర్ త్యాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్లకు అనంతలో గర్జించిన బోయలు.

గల్లీ నుంచి ఢిల్లీ దాకా పోరాటానికి సిద్ధం... రిజర్వేషన్ సాధనే లక్ష్యం.

పాల్గొన్న వాల్మీకి రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ.




**గోరంట్ల ఆగస్టు 01 సీమ వార్త సాయంత్రం.** ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా వాల్మీకిలకు ఎస్టీ రిజర్వేషన్ కల్పించాలని అనంతపురం జిల్లా కేంద్రంలో జరిగిన ఆందోళన కార్యక్రమంలో వాల్మీకి రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ పాల్పంచుకున్నారు. జిల్లా కేంద్రంలోని స్థానిక టవర్ క్లాక్ సర్కిల్ నుండి భారీ బహిరంగ ర్యాలీతో కలెక్టరేట్ వద్దకు కొనసాగినది ఈ సందర్భంగా వాల్మీకి రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షు లు కోయ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ బిజెపి ప్రతినిధిగా వాల్మీకులు ఎస్టీ రిజర్వేషన్ పై తన వంతు గా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వద్ద తమ డిమాండ్ స్థానిక ధర్మవరం శాసనసభ్యులు ప్రస్తుత ఆరోగ్య శాఖ మాత్యులు మరియు జాతీయ కార్యదర్శి సత్య కుమార్ యాదవ్ గారి దృష్టికి తీసుకెళ్లి వారి ద్వారా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు తను వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ, వాల్మీకి కేశవయ్య, వాల్మీకి రఘు మరియు ఉమ్మడి అనంతపూర్ జిల్లా వాల్మీకి సంఘం నేతలు ప్రజాప్రతినిధులు మరియు తదిరులు పాల్గొన్నారు.

## ధర్మవరం ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో స్పాట్ అడ్మిషన్లు



**ధర్మవరం రూరల్ ఆగస్టు 01 సీమవార్త సాయంకాలం :** ధర్మవరం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మిగిలిన సీట్ల భర్తీ కోసం ఆగస్టు 5 వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ సురేశ్ బాబు తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు 3వ తేదీ లోగా కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.స్పాట్ అడ్మిషన్లకు హాజరయ్యే విద్యార్థులు ఇంతకుముందు ఏ పాలిటెక్నిక్ కాలేజీలోనూ అడ్మిషన్ పొంది ఉండకూడదన్నారు. అడ్మిషన్ ఫీజు రూ.6,000 తీసుకురావాలని తెలిపారు.

## అక్కంపల్లి గ్రామంలో పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి



**మడకశిర ఆగస్టు 1 సీమ వార్త సాయంత్రం** నియోజకవర్గంలోని అక్కంపల్లి గ్రామంలో శనివారం నిర్వహించిన సామాజిక భద్రత పింఛన్ పంపిణీ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మడకశిర నియోజకవర్గ పరిశీలకులు సుధాకర్ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు డాక్టర్ శ్రీనివాస్ మూర్తి , రాష్ట్ర ఒక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మినారాయణ, పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు పింఛన్లు అందజేసి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రతి అర్హుడికీ చేరేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం మాజీ మున్సిపల్ చైర్మన్ నరసింహారాజు, పట్టణ అధ్యక్షుడు నాగరాజు, ప్రధాన కార్యదర్శి తిమ్మరాజు, క్లస్టర్ ఇంచార్జ్ రవికుమార్, మాజీ కౌన్సిలర్ బలరాం,ఉమశంకర్, పుల్లయ్య చౌదరి, బూత్ ఇంచార్జ్ సోమశేఖర్ రెడ్డీ, చెరువు సంగం అధ్యక్షుడు హనుమంతు, తెలుగు దేశం పార్టీ నాయకులు అక్కంపల్లి బాబు, రమేష్, రవి, మంజు, డీలర్ చంద్ర గ్రామ ప్రజలు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 10 కోట్ల వ్యసన విముక్తి ప్రతిజ్ఞల మహా ఉద్యమంలో భాగమవుదాం.

....నేడు గోరంట్ల వాసవి మహల్ లో జరిగే కార్యక్రమాలకు..మంత్రి సవితమ్మ హాజరు.

కార్యక్రమం విజయవంతం కోసం పిలుపునిచ్చిన... ఓం శాంతి భవన్ నిర్వాకులు ఉమాదేవి, బలరాం గుప్తా.



**గోరంట్ల ఆగస్టు 01 సీమ వార్త సాయంత్రం.** గోరంట్ల పట్టణంలోని వాసవి మహల్ లో ఆదివారం నయా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఓం శాంతి భవన్ నిర్వాకులు ఉమాదేవి తెలిపారు.గోరంట్ల పట్టణంలోని ఓంశాంతి భవన్లో నిర్వహించిన సమావేశంలో ఉమాదేవి మాట్లాడుతూ ఈనెల రెండున దేశ ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా ప్రారంభిస్తున్న నయా ముక్త్ భారత్ సందర్భంగా గోరంట్ల పట్టణంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ చేతుల మీదుగా ఈ కార్యక్రమాలు ప్రారంభిస్తున్న మన్నారు. దేశవ్యాప్తంగా ఈశ్వరియ బ్రహ్మకుమారిస్ ల ఆధ్వర్యంలో ఆగస్టు 6 నుంచి 20వ తేదీ వరకు దేశవ్యాప్తంగా 10 కోట్ల మందితో వ్యసన విముక్తి ప్రతిజ్ఞ మహా ఉద్యమం చేపడుతున్నట్లు తెలిపారు అందరూ భాగంగానే ఆదివారం గోరంట్ల పట్టణంలో వాటికి నాంది పలుకుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శిల్పా సిస్టర్, బలరాం గుప్తా, శ్రీనివాసులు, చలపతి, శివప్ప పాల్గొన్నారు.

## అటవీ ప్రాంత కొలిమిపల్లి కి రోడ్డుకు మహర్దశ.



కదిరి రోడ్డు హైవే నుంచి కొలిమి పల్లి వయా వానవోలు మీదుగా 12 కిలోమీటర్ల రోడ్డు పనులకు శ్రీకారం.

రూ, 4.47 కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణానికి నేడు మంత్రి సవితమ్మ భూమి పూజ.

రేపటి మంత్రి పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన....మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి.

**గోరంట్ల ఆగస్టు 01 సీమ వార్త సాయంత్రం.** గోరంట్ల మండలంలోని అటవీ ప్రాంతమైన కొలిమి పల్లి రోడ్డు నిర్మాణానికి మంత్రి సవితమ్మ చొరవతో రూ, 4.47 కోట్లు మంజూరైనట్లు టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోరంట్ల పట్టణ సమీపం లోని కదిరి హైవే నుంచి కొలిమి పల్లి వరకు 12 కిలోమీటర్ల మేర రూ, 4.47 కోట్ల ఖర్చుతో నూతన బీటీ రోడ్డు నిర్మాణానికి నాంది పలికేమని అందులో భాగంగా ఆదివారం మంత్రి సవితమ్మ చేతుల మీదుగా పనులు ప్రారంభిస్తున్నట్లు కన్వీనర్ బాలకృష్ణ చౌదరి తెలిపారు. ఈ మంత్రి పర్యటనకు మండలంలోని పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## గోవిందుని సన్నిధిలో డీఎస్పీ ప్రత్యేక పూజలు



**ధర్మవరం రూరల్ ఆగస్టు 01 సీమవార్త సాయంకాలం :** ధర్మవరంలోని కొత్తపేటలో గల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆషాఢ మాసం మూడో శనివారం సందర్భంగా ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మవరం డీఎస్పీ బీవీ జగన్నాథ్ రాజు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణల నడుమ డీఎస్పీకి తీర్థప్రసాదాలు అందజేసి స్వామివారి ఆశీర్వచనాలు అందించారు. అనంతరం భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు.

## రెండు ఏళ్ల నమ్మకమే... అభివృద్ధి, సంక్షేమం..!!

గోరంట్ల లోని వడ్డీ వారి వీధిలో....ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాల్లో తెలుగు తమ్ముళు

పాల్గొన్న టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, స్టేట్ డైరెక్టర్ సోమశేఖర్, జిల్లా కార్యదర్శి నరేష్.



**గోరంట్ల ఆగస్టు 01 సీమ వార్త సాయంత్రం.** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ రెండేళ్ల కాలంలో అభివృద్ధి సంక్షేమం సమ పాలల్లో జరుగుతున్నాయని టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి అభిప్రాయపడ్డారు. ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాల్లో భాగంగా శనివారం గోరంట్ల పట్టణంలోని రెండో వార్డు వడ్డీ వారి వీధిలో ఇంటింటికి తిరుగుతూ కరపత్రలు పంపిణీ చేస్తూ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి తో పాటు హస్తకళలా స్టేట్ డైరెక్టర్ సోమశేఖర్, పార్టీ జిల్లా కార్యదర్శి నరేష్, మాజీ ఎంపీపీ నిమ్మల విద్యాధరణి, నిమ్మల శ్రీధర్, నాగే నాయక్, గిరిధర్ గౌడ్, అజంతుల్ల జయరాం, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ జిల్లా మెంబర్ దేవరకొండ ఉమాశంకర్, బిజెపి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ బొట్టు శ్రీనివాసులు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ దేవాంగం శ్రీనివాసులు స్థానిక పార్టీ నాయకులు డీలర్ రమేష్,మల్లేష్, వాటర్ ప్లాంట్ కలీం ల నేతృతంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం స్థానిక నిరుపేద మహిళ వ్యాపారి కి మంత్రి సవితమ్మ ఉచితంగా అందజేసిన తోపుడు బండిని టిడిపి నాయకుల చేతుల మీదుగా ఆమెకు అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు సంక్షేమ పథకాలు పొందుతున్న విషయాలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అలాగే స్థానిక సమస్యలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ నబి రసూల్, డీలర్ ఎస్వి నారాయణ, కురుబ మల్లికార్జున, గుంటి పల్లి చంద్ర, భరత్, నాగమణి,ఈశ్వర, కసిరెడ్డిపల్లి శంకర, బూత్ కన్వీనర్ కురుమల నరేష్, కురుమల నరేంద్ర, డీలర్ త్యాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కుల వృత్తికి సాయంగా ... చిరు వ్యాపారికి సవితమ్మ తోపుడు బండి.

మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి చేతులమీదుగా అందజేత.



**గోరంట్ల ఆగస్టు 01 సీమ వార్త సాయంత్రం.** చిరు వ్యాపారులకు చేయూతగా పేద కుటుంబాలకు అండగా మంత్రి సవితమ్మ పంపిణీ చేసిన తోపుడు బండిని చిరు వ్యాపారి చాకలికిష్టమ్మ కు టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని వడ్డీ వారి వీధిలో మండల నాయకులు మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి తో పాటు హస్తకళలా స్టేట్ డైరెక్టర్ సోమశేఖర్, పార్టీ జిల్లా కార్యదర్శి నరేష్, మాజీ ఎంపీపీ నిమ్మల విద్యాధరణి, నిమ్మల శ్రీధర్, నాగే నాయక్, గిరిధర్ గౌడ్, అజంతుల్ల జయరాం, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ జిల్లా మెంబర్ దేవరకొండ ఉమాశంకర్, బిజెపి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ బొట్టు శ్రీనివాసులు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ దేవాంగం శ్రీనివాసులు స్థానిక పార్టీ నాయకులు డీలర్ రమేష్,మల్లేష్, వాటర్ ప్లాంట్ కలీం ల సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, రాష్ట్ర హస్తకలాల డైరెక్టర్ సోమశేఖర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు సమాజంలోని అన్ని వర్గాల వారికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని వాటికి తోడు గా మంత్రి సవితమ్మ సొంత ట్రస్ట్ ద్వారా చిరు వ్యాపారులకు తోపులు బండ్లు అందజేస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ నబి రసూల్, డీలర్ ఎస్వి నారాయణ, కురుబ మల్లికార్జున, గుంటి పల్లి చంద్ర, భరత్, నాగమణి,ఈశ్వర, కసిరెడ్డిపల్లి శంకర, బూత్ కన్వీనర్ కురుమల నరేష్, కురుమల నరేంద్ర, డీలర్ త్యాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మా ఇంట్లో ముగ్గురికి తల్లికి వందనం అందింది.

కూటమి ప్రభుత్వ సాయం మరువలేనిది... లబ్ధిదారురాలు అరుణకుమారి.



**గోరంట్ల ఆగస్టు 01 సీమ వార్త సాయంత్రం :** గత ప్రభుత్వ హయాంలో తల్లికి వందనం కుటుంబంలో ఒక విద్యార్థికి మాత్రమే వచ్చేదని రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం మా కుటుంబంలో ముగ్గురు పిల్లలకు తల్లికి వందనం అందిందని లబ్ధిదారురాలు అరుణ కుమారి ఆనందం వ్యక్తం చేశారు. ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలు మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి ఆధ్వర్యంలో పట్టణంలోని వడ్డీ వారి వీధిలో నిర్వహిస్తున్న సందర్భంలో ఆ ప్రాంతానికి చెందిన తల్లికి వందనం లబ్ధిదారురాలు అరుణ్ కుమారి ఆనందం వ్యక్తం చేస్తూ పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలియజేసింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వ హయం లాగా కాకుండా నేటి ప్రభుత్వం కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువుకుంటుంటే అందరికీ తల్లి వందనం వర్తింప చేస్తున్నారని అందులో భాగంగా ఒక్కొక్కరికి 13 వేల చొప్పున ముగ్గురికి మా కుటుంబంలో 39 వేల రూపాయలు ఖాతాలో జమ అయిందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి తో పాటు హస్తకళలా స్టేట్ డైరెక్టర్ సోమశేఖర్, పార్టీ జిల్లా కార్యదర్శి నరేష్, మాజీ ఎంపీపీ నిమ్మల విద్యాధరణి, నిమ్మల శ్రీధర్, నాగే నాయక్, గిరిధర్ గౌడ్, అజంతుల్ల జయరాం, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ జిల్లా మెంబర్ దేవరకొండ ఉమాశంకర్, బిజెపి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ బొట్టు శ్రీనివాసులు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ దేవాంగం శ్రీనివాసులు స్థానిక పార్టీ నాయకులు డీలర్ రమేష్,మల్లేష్, వాటర్ ప్లాంట్ కలీం..సింగిల్ విండో డైరెక్టర్ నబి రసూల్, డీలర్ ఎస్వి నారాయణ, కురుబ మల్లికార్జున, గుంటి పల్లి చంద్ర, భరత్, నాగమణి,ఈశ్వర, కసిరెడ్డిపల్లి శంకర, బూత్ కన్వీనర్ కురుమల నరేష్, కురుమల నరేంద్ర, డీలర్ త్యాగరాజు తదితరులు పాల్గొన్నారు.

Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL /25/A2860 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881